www.suryaa.com

# సూర్య

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 05, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# బియ్యానికి బదులు డబ్బు

## ఉమ్మడి జిల్లాలో రేషన్ డీలర్ల దందా

### కిలో రూ.10 నుంచి రూ.15మేర కొనుగోలు

### నిద్ర మత్తులో అధికారులు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: పేదల కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నది. జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతినెలా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసే రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యం అక్ర రవాణాను అరికట్టేందుకు అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేసినప్పటికీ ఈ దందాను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొందరు డీలర్లు బియ్యానికి బదులు నగదు అంటగడతూ రేషన్ సరుకులను పక్కదారి పట్టిస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా నెలవారిగా ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందజేస్తుంది. ఇటీవలి కాలంలో బహిరంగ విపణిలో సన్న ధాన్య ధర పెరగడంతో పాటు దొడ్డు బియ్యానికి డిమాండ్ ఏర్పడింది. రైస్ మిల్లర్లు సైతం ప్రభుత్వానికి సీఎంఆర్ కోటా అప్పగించాల్సి ఉండటంతో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారు. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు డీలర్లు బియ్యం బదులు నగదును అంటగడుతూ నయా దందాకు తెర తీశారు. జిల్లా పరిధిలో సుమారు 2470 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 950366 ఆహార భద్రత కార్డులు ఉండగా 2947994 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ మేరకు ప్రతి నెలా 1546778 మెట్రిక్‌టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉంటుంది. మండలాలలో ఏకంగా రేషన్ దుకాణంలో డీలర్లతో కుమమక్కై రీసైక్లింగ్ దందా నడిపిస్తున్నారు. డీలర్లు బియ్యానికి బదులుగా కిలోకు రూ. 15 వరకు వినియోగదారులకు ఇస్తే రూ. 20 వరకు మిల్లర్లుకు విక్రయిసస్తూ రూ. అక్షల్లో గడిస్తున్నారు.


# నేడే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల కార్యక్రమానికి రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని దివ్యాంగులందరూ పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి కె.వి. కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు.

## నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ పై...

# ప్రధాన పార్టీల గురి....!




### కాంగ్రెస్ తన స్థానాన్ని పదిల పరుచుకునే యత్నం

### అధికార పార్టీ ఎత్తుగడలతో సత్తా చేటేనా.....?

### ఉనికి కోసం పోరాడనున్న బిఆర్ఎస్, బిజెపిలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను దక్కించుకోవడానికి ప్రధాన పార్టీలు అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. నూతనంగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సిట్టింగ్ స్థానాలను కాపాడుకునేందుకు అభ్యర్థుల ఎంపికలో అధిష్టానం తలమునకలవుతుంది. బిఆర్ఎస్ ఎలాగైనా రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మక రచలను చేస్తున్నాడు. ఫిబ్రవరి రెండవ వారంలో నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సిద్ద మవుతున్నట్టు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకలు చెప్పిన మాయ మాటలు విని బిఆర్ఎస్ ఓటమి పాలైందని టిఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎండగట్టేందుకే పెద్ద ఎత్తున ప్రజలను తరలించి పార్లమెంట్ ఎన్నికలలోనైనా బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని చైతన్యవంతం చేయనున్నట్లు సమాచారం. అదే విధంగా భారతీయ జనతా పార్టీ కూడా నల్లగొండ, భువనగిరి స్థానాలను గెలిచేందుకు కేంద్ర నాయకులతో సభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల అయోధ్యలో ప్రతిష్టించిన శ్రీరామ ఆలయ నినాదంతో ప్రజల్లోకి వెళ్లేందుకు కూడా ప్రయత్నిస్తున్నారు. తిరిగి నరేంద్ర మోడినే ప్రధాన మంత్రి చేస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని బిజెపి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో తమ సత్తాను చాటిచెప్పాలని తన వంతు ప్రయత్నం చేస్తుంది. ఇందుకు బలమమైన అభ్యర్థులను ఎంపిక చేసి బిజెపిని, బిఆర్ఎస్‌ను ఢీ కొట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఉత్సాహం తో ముందుకు సాగుతుంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ శాసన సభ్యుల ప్రాతినిధ్యం లేనప్పటికి నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారం. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు గాను 11 స్థానాలను దక్కించుకొని విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. అందుకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రెండు స్థానాలను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి ఉనికి లేకుండా పోయింది. పోయిన ఉనికి కాపాడుకునేందుకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. అయితే బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటుగా బలమైన వ్యక్తిని బరిలో దింపేందుకు బిఆర్ఎస్ సన్నాహాలు చేస్తుంది. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పేరు, అతని కుమారుడు రఘువీర్ రెడ్డి పేరు వినిపిస్తుండగా మరొకరు కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన వారు లేదా సూర్యాపేటకు చెందిన పటేల్ రమేష్ రెడ్డి పేరు కూడా వినిపిస్తుంది. బిఆర్ఎస్ నుండి గుత్తా అమిత్ రెడ్డి, తేర చిన్నపు రెడ్డిల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బిజెపి నుండి డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, అడ్వకేట్ నూకల నర్సింహారెడ్డి, జితేందర్ రెడ్డి పేర్లు నల్లగొండ పార్లమెంట్ నుంచి వినిపిస్తుండగా భువగిరి నుండి శ్యామ్ సుందర్‌రావు పేర్లు వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి ప్రధాన పార్టీలు నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలపై గురి పెట్టి గెలుపొందేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.




# తెలంగాణ పిఈటి టీచర్ల కార్యవర్గ సమావేశం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం తెలంగాణ అన్ని జిల్లాల పిఈటి టీచర్ల సమావేశం మున్నూరు కాపు సంఘంలో జరిగింది. ఈ సందర్భంగాపిఈటిల రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి, గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఓరియంటేషన్ ప్రతి సంవత్సరం 15 రోజులు తగ్గకుండా నిర్వహించాలి. నూతనంగా ఉన్నత పాఠశాలలో సుమారు 1500. పిఈటి పోస్టులు సాంక్షన్ చేయించి మెగా డీఎస్సీలో నింపాలి. ఎస్.ఏ.పీటీలుగా పని చేస్తున్న ఎంపీడీ విద్యార్హత ఉన్న మన అందరికీ జూనియర్ కాలేజ్‌లో పీడీలుగా పదోన్నతులు కల్పించాలి జీవో 10ని వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వ పరంగా పీఏటి పరీక్ష నిర్వహించాలి లేనిచో. 12," సంవత్సరాలు ఇంక్రిమెంట్ ఇవ్వాలి.మోడల్ స్కూల్స్, కెజిబివి పాఠశాల పిడి పిఇటిల సమస్యల సాధనకు పిఇటిఏ రాష్ట్ర పరీక్షకు కృషి చేయాలని కోరుతున్నాం.స్కూల్ గేమ్స్ రాష్ట్ర, తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మోటింగ్ నిర్వహించి 50. శాతం నిధులు ముందస్తుగా విడుదల చేయాలని కోరుతున్నాం. దయచేసి ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మా విన్నపం స్వీకరించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బి. రాఘవరెడ్డి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పొన్నగాని క్రిష్ణమూర్తి గౌడ్, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఐ ధనుంజయ గౌడ్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

## మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని కొండమల్లేపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ధనుంజయ గౌడ్‌ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, డ్రగ్స్, గంజాయిని అరికట్టడంలో పూర్తి స్థాయిలో నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్. ఏ ఖైజర్ ఖాన్,మున్నూరు కాపు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కోట్ల జగదీశ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు అందుగుల లింగయ్య, అందుగుల ముత్యాలు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామార్శించిన పివి శ్యాంసుందర్‌రావు



భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని నందనం గ్రామానికి చెందిన మట్ట అంజనేయులు తండ్రి మట్ట కిష్టయ్య చనిపోవడంతో వారి మృత దేహన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళ్ళులు అర్పించారు బిజెపి రాష్ట్ర నాయకులు పివి శ్యాంసుందర్‌రావు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెల్పారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్దిక సహయం అందించారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు,జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా,పిట్టల ఆశోక్,జిల్లా కార్యదర్శి కొండం ఉపేందర్ గౌడ్,భువనగిరి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్ రావు,రత్నపురం శ్రీశైలం,మండల అధ్యక్షులు నల్లమాస శేఖర్‌గౌడ్,నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్ధుల ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరపాలి

**- పాలడుగు నాగార్జున**



భువనగిరి మేజర్‌న్యూస్ః అనుమానాస్పద స్దీతిలో భువనగిరి పట్టణంలోని ఎస్సీ హస్టల్ 10వ తరగతి చదువుతున్న విద్యార్దులు ఆత్మహత్య చేసుకున్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ,భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా మాటలాడుతు చనిపోయిన కుటుంబాలకు రూ॥20లక్షల ఎక్సిగ్రేసియా చెల్లించాలని,వారి కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కెటాయించాలని డిమాండ్ చేసారు.అసలు విద్యార్దినిలను కౌన్సిలింగ్ పేరుతో జరిపిన వారు పిఈటి,వార్డెన్,ఆటో డ్రైవర్‌లను విచారించి,భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిచో వారి కుటుంబాలకు న్యాయం జరిగె వరకు కెవిపిఎస్ ఆద్వర్యంలో న్యాయం జరిగె వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# రాష్ట్ర స్దాయిలో విజయం సాధించాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి**



భువనగిరి మేజర్‌న్యూస్ః ఇక్కడితో ఆగకుండ రాష్ట్ర స్దాయిలో విజయాలను నమోదు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 10వ తేది నుండి జరుగు తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అద్లెటిక్స్ చాంపియన్స్ షిప్ పోటీల కోసం ఆదివారం జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ కాళశాల మైదానంలో ఉదయం 9 గంటలకు జిల్లా అధ్యక్షులు పోతంశేట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ పోటీలను స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రారంబించారు.ఆనంతరం ఎమ్మెల్యే మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మంత్రి తన మొదటి సంతకం భువనగిరిలో క్రీడాకారులకు అన్ని రకాల వసతులతో కూడిన స్టేడియంను ఏర్పాటు చేయాలని కోరారని తెల్పారు.ఇప్పుడు జరుగుతున్న ఈ పోటీలలో ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్ర స్దాయిలో జరుగు పోటీలలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

# వరల్డ్ క్యాన్సర్ డే సందర్బంగా ఆనాధాశ్రమములో అన్నదానం

**- కొడారి వెంకటేశ్**




భువనగిరి మేజర్‌న్యూస్ః పౌష్టికాహారం తీసుకోవడం ద్వార క్యాన్సర్ బారినపడే అవకాశాలు తక్కువగా ఉంటాయని పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేశ్ అన్నారు.ఆదివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని వంగపల్లి గ్రామములో ఉన్న అమ్మ ఒడి అనాదాశ్రంలో అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్బంగా కొడారి వెంకటేశ్ మాటలాడుతు ఎంసీకే ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమమును ఇర్వహించిట్టు తెల్పారు.పండ్లు, కురగాయాలు, పీచుపదార్దాలు ఎక్కువగా ఉండే ఆహరం,కొవ్వుపదార్దాలు తక్కువగా ఉండే ఆహర పదార్దాలను తీసుకోవాలని అన్నారు.క్యాన్సర్‌కు కారణమైతున్న ధూమపానం, గుట్కా, జర్దలాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు.

# సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమీటి నియామకం



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్దులు కళాశాల అబివృద్ధి కోసం రెండవ సారి సమావేశంను కళాశాల మైదానంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంనకు పలువురు పూర్వ విద్యార్దులు హజరైనారు.ఆ సందర్బంగా అడహక్ కమీటిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా తెలంగాణ ఉద్యమనాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి,కో-కన్వీనర్లుగా అతికం లక్ష్మీనారాయణ,కొల్పుల వివేకానంద,గోమారి సుధాకర్‌రెడ్డి,సభ్యులుగా పూస శ్రీనివాస్,శేక్.హమీద్ పాషా,సాధు వి.య కుమార్,జిట్టా బాస్కర్ రెడ్డి,మిర్యాల శ్రీనివాస్,మాటూరి బాలేశ్వరు,పెంట నర్సింహ,మద్ది వెంకట నర్సింహరెడ్డి,ఏశాల ఆశోక్ మరియు ప్రత్యేక అహ్వానితులుగా కళాశాల ప్రిన్సిపాల్.

# మునగాల ఆర్ఎమ్‌పీల సంఘం అధ్యక్షునిగా పులి రాంబాబు

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్‌లో ఆర్.ఎమ్.పీ, పిఎంపీ మండల సంక్షేం సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న అధ్యక్షులు వెలది వెంకట పుష్పా చారి తన పదవికి స్వచ్ఛందంగా రాజీ నామా చేయ డం తో నూతన అధ్యక్షుడి గా పులి రాంబాబు ను ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా నూతన అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ మండలంలో ఆర్ఎమ్‌పీ, పిఎమ్‌పీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ,కోశాధికారి బిక్షం,ఆర్గనైజింగ్ సెక్రటరీ సైది రెడ్డి, మండల సభ్యులు చంద్ర మౌళి,సైది రాజు, మహేష్, వెంకటేష్, అంజి, అశోక్,




మదనాచారి, జాని, వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు లక్ష్మీ నర్సయ్య, రాజు బాబు రెడ్డి, రహ్మతుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగయ్య, బాగరాజు, వీరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గుండాల, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ పాఠశాలలో 2008-09 సంవత్సరంలో చదువుకున్న పేర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఇందులో మరణించిన ఐదుగురు విద్యార్థుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గుండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 180 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అతిపెద్ద బ్యాచ్ ఇదే ఇందులో దాదాపుగా 120 మంది విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు మన్నే అంజయ్య రామ్ రెడ్డి, పిఈటి బ్రహ్మచారి, ఐలయ్య, శ్రీపతి నరేందర్, వెంపటి రమేష్, జైపాల్ రెడ్డి, ఐలయ్య, వెంకట్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తురకల శాపురం ఎంపీటీసీ కుర్నే నరేష్, జువాజి మహేందర్, వెంపటి వినయ్, మోకాళ్ల వెంకటేష్, పద్మ, నవనీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు శాలివాహనుల సన్మానం



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు పాశం భాస్కర్‌ను ఆదివారం భువనగిరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడూరు అంజయ్య, కార్యదర్శులు తాడూరి బాల శంకర్, మడికొండ కృష్ణ, కోశాధికారి తాడూరి కుమార్, మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి, సంఘం నాయకులు ఓరుగంటి గోపాల్, చినగారి కృష్ణ, తాడూరు బాల మల్లేష్, కొలిచెలిమి మల్లేష్, దొమ్మాటి కుమార్, తాడు ఆంజనేయులు, మరికొండ జహంగీర్, తాడూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఉదయం శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# సాహిత్యాభివృద్ధికి రచయిత జానకిరామ్ కృషి అభినందనీయం

## పుస్తకపఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

### ఆఫ్ లైన్ కథల పుస్తకాల ఆవిష్కరణ





కోదాడ, మేజర్‌న్యూస్ : సాహిత్యాభివృద్ధికి రచయిత జానకిరామ్ కృషి అభినందనీయమని విశ్రాంత అధ్యాపకులు, సాహితీవేత్త మంత్రిప్రగడ భరతారావు అన్నారు. పబ్లిక్ క్లబ్ ఆవరణలో స్థానిక రచయిత ముక్కామల జానకిరామ్ రచించిన ఆఫ్ లైన్ అనే కథల పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పుస్తక పఠనం తగ్గిపోతుండడం విచారకరం అన్నారు. నీతి, న్యాయం గురించి కథల్లో అంతర్లీనంగా చొప్పించడం ద్వారా వాటిని చదివిన పిల్లల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవడుతుందన్నారు. ప్రభుత్వఉపాధ్యాయుడైన జానకిరామ్ సందేశాత్మక కథనాలతో పుస్తక రచన చేయడమే కాకుండా విద్యార్థులతో కథలు రాయించడం గొప్ప విషయమన్నారు. కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, ఎస్ ఎస్ రావు, దేవరశెట్టి జనార్ధన్, సోమిరెడ్డి, డాక్టర్ సురేష్, సైదులు,ఏనారపురెడ్డి, బూర్ల నాగేశ్వరరావు, జార్జి, ఆనందాచారి పాల్గొన్నారు. తొలుత రచయిత జానకిరామ్ తన తల్లిదండ్రులు అడివయ్య, లక్ష్మమ్మల ఆశీర్వాదం తీసుకొని ఆఫ్‌లైన్ పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శాలిగౌరారం గ్రామానికి చెందిన రైతు జోగు మల్లయ్య(48) ఆదివారం ఉదయం రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లాడు. విద్యుత్ మోటార్ నీరు పోయక పోవడడం వల్ల అక్కడ ఉన్న సర్వీస్ వైర్‌ను పరిశీలిస్తుండగా విద్యుదాఘాతం జరిగింది. వైర్ చేతికి తాకడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. విగత జీవిగా పడి ఉన్న మృతుడు మల్లయ్యను గొర్రెల కాపరులు చూపి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రమాద స్థలికి వెళ్లి మల్లయ్య మృత దేహాన్ని చేసి బోరున విలపించారు. మృతుడు మల్లయ్యకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని కుమారుడు అరవిందు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సతీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్ట్ మార్డర్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు పేద రైతు అయినందున ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ అధ్యక్షుడిగా పవన్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అర్టిఐ విభాగం అధ్యక్షునిగా అన్నెపు పవన్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా నరేష్ ఉత్తర్వులు జారీ చేసిన నియామక పత్రాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివా సేనారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నెపు పవన్ మాట్లాడుతూ 2005 లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడం ద్వారా సామాన్య ప్రజలకు, ప్రభుత్వానికి జవాబు దారీగా ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడినదని వివరించారు. ఈ చట్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, సుంకిశాల అనిల్, తీగల వినోద్, దొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సమ్మక్క – సారక్క జాతర

## గద్దెల వద్దకు చేరిన వనదేవతలు






కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని సమ్మక్క – సారక్క దేవాలయంలో జాతర ప్రారంభమైంది. ఆదివాసీ ఆచారం ప్రకారం వన దేవతలను గద్దెల వద్దకు చేర్చినట్లు ఆలయ పూజారి గవిని సైదమ్మ తెలిపారు. ఆలయ పూజారి గవిని సైదమ్మ మాట్లాడుతూ పరిసర ప్రాంత ప్రజలు సమ్మక్క – సారక్క దేవాలయాన్ని సందర్శించుకోవాలని కోరారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ స్కూల్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఓపెన్ స్కూల్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ సిటీ సెంటర్ కో ఆర్డినేటర్ షేక్ జహీర్ అన్నారు. టెన్త్, ఇంటర్ అభ్యాసకులకు ఉస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఓపెన్ స్కూల్ ద్వారా కోర్సులు పూర్తిచేసి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వివరించారు.



# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరబోయిన ధనమ్మ(29) తమ ఇంటిలోని ఇనుప వైర్(దండేం) మీద తడిసిన కండువా ఆరేస్తున్న సమయంలో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్‌లో సమస్యతో ఇంటికి మొత్తం కరెంట్ పాస్ అవడంతో షాక్ తగలి అక్కడికక్కడే మరణించింది. మృతరాలు కేకలు వేయగా తన అత్త లింగమ్మ విని పరుగెత్తుకొని తన కోడలు చేయి పట్టుకొని గుంజగా ఆమెకు కూడా కరెంట్ షాక్ కొట్టగా కిందపడింది. కాగా మృతు రాలి భర్త గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు. కాగా మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# నీతి నిజాయితీకి నిలువు టద్దం చామకూరి బుడ్డయ్య

## బీసీ సంఘం ఘన నివాళి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు కు చెందిన చామకూరి బుడ్డయ్య నీతి, నిజాయితీకి నిలువు టద్దంగా నిలిచాడని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య అన్నారు. చామకూరి బుడ్డయ్య సంతాప సభలో పాల్గొన్నవారంతా ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాట్లాడుతూ మనిషి ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదని.... తను జీవించిన కాలములో సమాజానికి ఏ మేరకు ఉపయోగపడ్డాడు అనేది ముఖ్యమని, ఏ మనిషి కూడా ఎల్లకాలం భూమ్మీద జీవించి ఉండడని.... తను నమ్మిన సిద్ధాంతాల కోసం తన వర్గ ప్రజల ఆశయ సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం జీవించడమే గొప్ప లక్షణమని అలాగే తన జీవితకాలం మొత్తం కూడా పేద ప్రజల ఆశయ సాధన కోసం జీవించిన బుడ్డయ్య త్యాగధనుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కాసాని సైదులు, యల్లబోయిన సంపాద్రి, చిలక రాజు శ్రీను పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని బాలికల సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో ఇద్దరు విద్యార్థినీల ఆత్మహత్యలకు గల కారణాలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలన్నారు. కోడి భవ్య, గాదె వైష్ణవిల ఆత్మహత్యలకు గల కారణాలను తెలుసుకొని, వారి కుటుంబాలకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

సూర్య



# తలసేమియా, సికిల్ రోగుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు



చిలుకూరు, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని బేలవోలు గ్రామంలో ప్థామిక పాఠశాల యందు ఎం నరేష్, ఆర్ వెంకటేశ్వర్లు, పివెంకటే శ్వర్లుల ఆధ్వర్యంలో ఆది వారం తల సేమియా, సికిల్ సెల్ రోగుల కోసం రక్తదాన శిబిర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య వీరితో పాటు వడ్రానపు వెంకటేశ్వర్లు, బి వీరయ్య పాల్గొన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య మాట్లాడుతూ ఈ రోజు రక్తదాన ంఇచ్చిన బేతవోలు గ్రామ యూత్ కాంగ్రెస్ లీడర్ ముస్కుల వీరారెడ్డి, జనం సాక్షి మండల రిపోర్టర్ కందుకూరి వంశీకృష్ణ ను ఇతరులను అభినందించారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడవచ్చునని అభినందించారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడుకోవచ్చని ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల సేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ బృందం జి. నరేష్, ఎన్. రమణ, రఘు, ఎం సాయి రక్తం దానం చేసిన వారికి జ్యూస్, పండ్లు అందించారు.

# యువజన కాంగ్రేస్ జిల్లా ప్రదాన కార్యదర్శిగా సాల్వేరు ఉపేందర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా యువజన కాంగ్రేస్ ప్రదాన కార్యదర్శిగా సాల్వేరు ఉపేందర్‌ను యువజన కాంగ్రేస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేనారెడ్డి నియమించారు.ఈ సందర్భంగా శివ సేనా రెడ్డి మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.అదేవిదంగా రాబోయో రోజులలో జరుగు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్దుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం నూతనంగా నియామకం అయిన సాల్వేరు ఉపేందర్ మాటలాడుతు భారదేశంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు యువజన కాంగ్రేస్ పోరాడుతుందని,ప్రజా సమస్యలపై కాంగ్రేస్ పార్టీతో కలసి ముందుకు సాగుతామని తెల్పారు.తన నియామకంనకు సహకరించిన రాష్ట్ర యువజన అధ్యక్షులు శివ సేనా రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి యాదాద్రిభువనగిరి జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్,భువనగిరి ఆసెంబ్లీ యువజన కాంగ్రేస్ ఇంచార్జ్ అవేస్ చీస్తి,భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,పిసిసి డెలిగెట్ సభ్యులు తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,కాంగ్రేస్ సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

# ఆలివ్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి

నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ః జగిని టెక్స్‌టైల్స్ “ఆలివ్ డెంటల్ వర్ల్డ్” మాదాపూర్ హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సినీ నిర్మాత దిల్ రాజు, కలిసి హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక మిషన్లు, కొత్త తరహా ట్రీట్మెంట్, ప్రొడక్ట్స్ చాలా కొత్తగా ఉన్నాయని ప్రతీ ఒకరు ఆరోగ్య దృష్ట్యా వినియోగించుకోవాలని తెలిపారు. హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమం లో జగిని వెంకన్న, డాక్టర్ ఆదిత్య జగిని, డాక్టర్ పూజ సాయి



జగిని, డాక్టర్ అర్జున్, శ్రీనివాస్, యుగంధర్, కల్వ ఉదయ్ కుమార్, సుధాకర్, వ్యాపారస్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమిడి శంకరాజీ వర్ధంతి వేడుకలు

**- భీమిడి శంకరాజి సేవలు మరువలేనిది**

**- వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సింగిల్ విండో చైర్మన్ గా, గ్రామ సర్పంచ్‌గా భీమిడి శంకరాజీ ఎస్.లింగోటం గ్రామానికి అందించిన సేవలు మరువలేనివని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎస్.లింగోటం గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రామ సర్పంచ్ భీమిడి శంకరాజి వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పుభద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి బాతరాజు నాగయ్యలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ ఎంపీపీ ఉప్పుభద్రయ్య మాట్లాడుతూ భీమిడి శంకరాజి సింగిల్ విండో చైర్మన్ గా, సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు చేసిన సేవలు ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంజయ్య, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి, మాజీ ఎంపిటిసి భాత రాజు నాగయ్య, గ్రామ ఉపసర్పంచ్ గంగాధర్, వాడు మెంబర్లు జ్యోతి, లింగస్వా మి, ఆకుల మధు, గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, చేవెళ్లి వెంకటేష్, తూర్పుంటి రమేష్, రాచకొండ నరసింహ, కుర్నాల వెంకటేష్, రవి పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న హోంగార్డ్ రవి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కొండపైన పడమర రాజగోపురం ఆవరణంలో వెల్దుర్తి గీత అనే మహిళ గ్రామం చౌటుప్పల్ తన బ్యాగు పోగొట్టుకున్నారు. అందులో 1500 రూపాయలు ఏటీఎం కార్డు పాన్ కార్డు ఆధార్ కార్డు ఇతర కార్డులు ఉన్నాయి. హెూంగార్డ్ రవికి దొరకడం జరిగింది. కొండపైన అనౌన్స్మెంట్ చేయగా భక్తురాలు వచ్చి హెూంగార్డ్ రవి భక్తురాలకి ఆ బ్యాగు డబ్బులు అప్పజెప్పడం జరిగింది.

# క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న విప్ అయిలయ్య

**రగ్బీ క్రీడలకు ఈ నెల జీతం**

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రకటన**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న రగ్బీ క్రీడాకారుల ప్రయోజనం కోసం ఈ నెల జీతం నగదును వెచ్చిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ ఐదేండ్ల పదవి కాలంలో తనకు ప్రభుత్వం నుండి అందే జీతం నగదును ప్రజా సంక్షేమానికి వినియోగిస్తానని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర స్థాయి 6వ సబ్ జూనియర్ రగ్బీ క్రీడా పోటీలు ఆదివారం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో జరిగాయి. గెలుపొందిన విజేతలకు అయిలయ్య బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల సుగుణ, నాయకులు ఎడ్ల రాంరెడ్డి, రేగు బాలనర్సయ్య, మంగళపల్లి ప్రవీణ్, బీబీనగరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్, పాలక మండలికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి, పాలక మండలికి ఆదివారము ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసి వారు ఘనంగా శాలువాలు, మెమొంటోలతో సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఉపసర్పంచ్ సుర్వి కాటన్ రాజు గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, వార్డు సభ్యులు సుర్వి బిక్షపతి గౌడ్, కళ్లెం రేణుక జంగారెడ్డి, బల్గూరి సత్తిరెడ్డి, కాటేపల్లి పుష్పలత, బిజిలి లక్ష్మమ్మ, ఎడ్ల కృష్ణ, ఎడ్ల లక్ష్మమ్మ, కో ఆప్షన్ సభ్యులు వరకాంతం నర్సిరెడ్డి, ఎడ్ల చంద్రయ్య, నాయకులు సామ జంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి,మేకల బాల్ రెడ్డి, అంతటి గోపాల్ గౌడ్,కాటపల్లి బచ్చయ్య, కాసుల సత్తయ్య, తూర్పునూరు శంకర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

# గుత్తా సుఖేందర్ రెడ్డికి జ్ఞాపికను అందజేసిన పల్లపు బుద్ధుడు

చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్యాల విచ్చేసిన సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు యువజన నాయకులు పాకాల నరేష్ ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సైదులు సీనియర్ నాయకులు రూపని యాదయ్య,రూపనీ బిక్షం, జన్నపాల శ్రీను, రూపానీ లక్ష్మయ్య, రుపని నరసింహ,బిక్షం పాల్గొన్నారు.



# శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆదివారము దేవాలయ ప్రాంగణంలో దేవాలయ చైర్మన్, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, డైరెక్టర్లు పాలాది యాదగిరి, మంగళపల్లి రమేష్, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, కర్నాటి భార్గవి, సీత కృష్ణ, పట్నం పారిజాత, భోగ యాదగిరి, ఎలగందుల రాజ్యలక్ష్మి, గుండు బాల నరసింహ, కృష్ణ, బొమ్మ పాండు తదితరులు ఉన్నారు.

# పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పురపాలక కేంద్రంలోని రజక వాడలో ఆదివారము పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.ఆర్ పౌండేషన్ చైర్మన్ బిజెపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి పి.వి శ్యాంసుందర్ రావు ప్రజలకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం ,పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, యెన్నం శివకుమార్ ,చిక్క కృష్ణ ,చింతల రామకృష్ణ, కొంతం శంకర్, నోముల గణేష్ ,పిట్టల అశోక్ ,కొండెం ఉపేందర్ ,దోర్నాల సత్యం, మేకల చొక్కరెడ్డి, బండిరాల సుశీల ,రచ్చ సత్యనారాయాణ, తండ రమేష్ ,రచ్చ కరుణాకర్ ,వల్లదాస్ మహేందర్ ,శ్రావణ్ ,ముటపూరం రవి ,కుల సంఘం నాయకులు చేరాల నర్సిహ్మా ,ఇబ్రహీం పట్నం అంజయ్య ,చేరాల చిన్న నర్సిహ్మా ,చెరాల లింగయ్య ,రజక యువజన నాయకులు సైదుగాని స్వామి ,ఇబ్రహీంపట్నం శేకర్ ,గొలనుకొండ ప్రభాకర్ ,ప్రభాకర్ ,చేరాల రాజు ,రామచర్ల ప్రభాకర్ ,బీమ్ రాజు ,నెలకంటి చిన్న మల్లేష్ ,గోరుకంటి మునిరాజ్ ,నేలకంటి పెద్ద మల్లేష్ ,బండిరాల కుమార్ ,చేరాల ప్రేమ్ కుమార్ ,గొరుకంటి రాజు ,ఇబ్రహీం పట్నం వెంకటేష్ ,సంపత్ మరియు రజక మహిళలు యువకులు ,కుల పెద్దలు పాల్గొన్నారు.

# కృష్ణానది నీటి పంపకాలపై కేంద్ర పెత్తనం ఉపసంహరించుకోవాలి

## సీపీఐ

చిట్యాల, మేజర్‌న్యూస్ : కృష్ణానది నీటి పంపకాలపై కేంద్ర పెత్తనాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడ%శీ%గి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. చిట్యాల లో శనివారం నాడు జరిగిన సిపిఐ పార్టీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నీటి కేటాయింపుల పైన రాష్ట్ర విభజన విభజనలో పేర్కొన్న అంశాలను పరిష్కారం చేయకుండా కేంద్రం రాష్ట్రాల పైన కర్ర పెత్తనం చేయడానికి తన అధీనంలోకి తీసుకోవడం వల్ల తెలంగాణ ప్రజలకు తీవ్ర నష్టం జరగనుందని ఆయన




పేర్కొన్నారు.. కృష్ణ నీటిపై కేంద్ర పెత్తనం వల్ల నల్లగొండ , మునుగోడు, దేవరకొండ, నకిరేకల్ నియోజకవర్గాల ప్రజలకు తాగు ,సాగునీటికి ఇబ్బందులు ఏర్పడను న్నాయని ఆయన తెలిపారు.. గడచిన పదేళ్లుగా కృష్ణానది నీటి పంపకాలపైన టిఆర్ఎస్ చేసిన ఆలస్యం పునరావృత్తం కాకుండా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో వ్యవహరించకపోతే దక్షిణ తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారనుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు, కూలీ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీలో సిసి రోడ్లను నిర్మించాలని, మురికి కాలువలు పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోలుగురు లింగయ్య, దేశ గాని బాలరాజు, మేకల బిక్షం, గడగంచి రామలింగయ్య దండిగా నరసింహ ,గుండాల సత్తయ్య,రావుల చిన్న వెంకన్న, సూరకంటి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిషేధంకై పోలీస్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

## మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాలి

## ఆకతాయిలా ఆగడాలపై ప్రత్యేక ధృష్ఠి పెట్టాలి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలోని గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవిస్తున్న “ఆకతాయిల ఆగడాల” పై సమగ్రమైన విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా (అఖిల భారత ప్రజతంత్రమహిళా సంఘం) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఎస్పీ చంధనా దీప్తిని కలిసి జిల్లాలో రోజు రోజుకు మితిమీరిపోతున్న గంజాయి ఆకతాయిల ఆగడాలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి, డ్రగ్స్ ప్రభావంకు యువత రోజు రోజుకు విపరీతంగా బానిసలు అవుతున్నారన్నారు..ఆకతాయిలు మత్తు పదార్థాల వ్యసనాలకు లోనై పార్కులను,రైల్వే స్టేషన్,పానగల్ చెరువు, బైపాస్ రోడ్డు,పట్టణ సరిహద్దు ప్రాంతాలలోని ప్రేమ జంటలను,యువ స్త్రీలను టార్గెట్ గా చేసుకొని మాటువేసి దాడులు చేస్తూ బెదిరిస్తూ డబ్బులు, స్త్రీల పై ఉన్న బంగారమే టార్గెట్ గా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు.తలొగ్గని అబ్బాయిల,అమ్మాయిల మొబైల్ పోన్ లు లాక్కొని,వీడియోలు తీస్తూ బలత్కారంతో సెక్సువల్ గా అనుభవిస్తున్నారని ఇంతటి దుర్మార్గాలకు ఒడిగడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల నరసింహారెడ్డి కాలనీలో నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్న యువకులను పరిశీలిస్తే గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు అనేది స్పష్టం అవుతుందన్నారు. గతంలోనూ నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం,గోపాలాయపల్లి వేణుగోపాలస్వామి గుట్ట పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు.జన సందర్శన తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ప్రేమ జంటలనే లక్ష్యంగా పెట్టుకొని ఈజీ మనీ కి అలవాటు పడి సైకో ల్లాగా తయారై ఎంతటి దారుణాలకైనా ఒడిగడుతున్నారన్నారు ఇలాంటి ఘటనలకు ప్రధాన కారణం గంజాయి లాంటి మత్తు పదార్థాలేనని ఐద్వా భావిస్తుంది. మహిళలనే టార్గెట్ గా పెట్టుకొని వికృత చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠినమైన చట్టాలను నమోదు చేసి త్వరతగతిన శిక్ష పడేలా చొరవ చూపాలని జిల్లా ఎస్పీ ని కోరారు.నల్లగొండ జిల్లాలో గంజాయి నిషేధంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల మూలాలను చేధించి మహిళల హక్కులను పరిరక్షించాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి,ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ,మేకల వరుణ,బొల్లెపల్లి మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1988-89 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం చిట్యాల శివారులోని రంగస్థలం హెూటల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారు 80 మందికి పైగా ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. గతంలో 2022లో మొదటిసారి ఇలాంటి సమావేశం జరుపుకోగా, తిరిగి రెండు సంవత్సరాలకే మరల నేడు జరుపుకోవడంతో పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆటల పోటీలో విజేతలైన వెంకటలక్ష్మి, శోభలకు మొదటి బహుమతిని గంజి వెంకటేశం, ద్వితీయ బహుమతిని సిరిగిరి దశరథరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరుమర్తి యాదయ్య, జడల మల్లేశం, పొత్కనూరి మధు, జిల్లా గోవర్ధన్, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామలింగం, మల్లికార్జున్ రెడ్డి, పల్లె వెంకన్న, దాడి అరుణ, ఏళ్ల వెంకన్న, వరలక్ష్మి, హేమ, రామకృష్ణ, రమ, శ్యామల, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్స్ 6000లకు పెంచాలి, ఉచిత ప్రయాణం సౌకర్యం అమలు చేయాలి

## 21రకాల వైకాల్యాలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి

## ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి యం.అడివయ్య

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆఫన్ అలీ అధ్యక్షతన కేంద్రంలోని పోస్టల్ భావనంలో జరిగింది. అనంతరం 2024క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమ%శీ% చేస్తామని హేచ్చరించారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యాలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలనుండి వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులును తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయడం లేదన్నారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్న సౌకర్యాలు వికలాంగులకు ఎందుకు కలిపించడం లేదని ప్రశ్నించారు.2016 %ౡాఔణ% చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కో ఆర్డినేషన్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు .ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదన్నారు.వెంటనే వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, షాపింగ్ కంప్లెక్స్‌లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.సదరం క్యాంపు దగ్గర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మునిసిపల్, జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న షాపింగ్ కంప్లెక్స్ లలో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్స్ అమలు చేయడంలేదనిప్రశ్నించారు.జిల్లాలో స్వయం ఉపాధి కోసం దరఖాస్తూ చేసిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ బ్యాంకులు ఇచ్చే రుణలలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.



సూర్య



# మూడవ రోజు కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టుల రిలేనిరాహార దీక్ష

## - మా పాత్రికేయుల మధ్య ఐక్యమత్యాన్ని చీల్చే కుట్ర
## - మా పాత్రికేయలంతా ఐక్యంగానే ఉంటాం
## - న్యాయం సాధించేంత వరకు పోరాడుతాం
## - పాత్రికేయులు ఎర్రసాని సతీష్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంకు 3వ రోజుకు చేరుకుంది. 3వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా పాత్రికేయులు ఎర్రసాని సతీష్ మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక పరిధి వలిగొండ రోడ్డు లోని 113,114, సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమిని కొంతమంది భూ కబ్జాదారులు కబ్జాచేశారని అట్టి భూమిని సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ అధికారులు కాపాడాలని కోరారు. నిరుపేద జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిజం నమ్ముకుని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆ భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు. ఎంతోకాలంగా స్థానికంగా జర్నలిజాన్ని నమ్ముకొని సేవ చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చేతిలో పడకుండా అధికారులు కాపాడి అట్టి స్థలంలో ఎంతోకాలంగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇవ్వాలని కోరారు. న్యాయబద్ధమైన రిలే నిరాహార దీక్షను కావాలని కొంతమంది దురుద్దేశంతో మా పాత్రికేయుల మధ్య ఐక్యమత్యాన్ని చీల్చే కుట్ర జరుగుతుందని వాపోయారు. మా పాత్రికేయులంతా ఎప్పుడు ఐకమత్యంగానే ఉంటామని అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని సదుద్దేశంతో చేసే దీక్ష న్యాయం సాధించేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలైన చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదు

## - ధర్మాజీగూడెం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని ధర్మాజీగూడెం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానం సమావేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధారపు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్, తాజా మాజీ వార్డు మెంబర్లను, తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులను గ్రామ



ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్ గ్రామపంచాయతీ సిబ్బందికి సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నం లావణ్య మల్లేష్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు అనేక సేవలు అందించడంతోపాటు సంక్షేమంలో అభివృద్ధిలో గ్రామపంచాయతీని ముందంజలో నిలుపుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వార్డు మెంబర్లు అధికారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, వీధి దీపాలు, క్రీడా ప్రాంగణం, పకృతి వనం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ కొంతం రామకృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు పగిళ్ల శశికళ, ఊదరి జయమ్మ,ఏనుగు రవీందర్ రెడ్డి, పిశాటి బాలమని,జంగం నవీన్, ముటుకు లోజు ఉమా, కో ఆప్షన్ సభ్యులు గుర్రం రవీందర్, డాకోజి లలిత, గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొంతం భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది చిన్నోజు శ్రీనివాస చారి, ఊదరి యాదయ్య, ఊదరి జంగయ్య, కారోబార్ జంగం సాయి, ఊదరి యాదమ్మ, ఊదరి అండమ్మ, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తుల రద్దీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో ఆదివారం సెలవు రోజు కావడంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది. వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి. ఆలయంలో హెూమం, స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 45,01,535. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఖైరతాబాద్ గణేష్ కమిటీ ప్రెసిడెంట్.

# డీసీఎం ఢీ, ఒకరు మృతి

చిట్యాల, మేజర్‌న్యూస్ : గూడపూరి ప్రశాంత్ (28) జాతీయ రహదారిపై హైదరాబాదుకు వెళుతుండగా మార్గమధ్యంలో డిసిఎం బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామవాసి ఆదివారం నాడు గూడపూర్ ప్రశాంత్ %ఖ్రా 29 దీూ% 4700 నెంబరు గల ద్విచక్ర వాహనంపై కేతపల్లి నుండి హైదరాబాదుకు వెళుతుండగా మార్గమధ్యంలో పెద్ద కాపర్తి గ్రామ శివారులో ఉన్న రామనాథ కోళ్ల ఫారం వద్దకు చేరుకోగానే %ఖ్రా 05 ఎఖీ% 1591గల డీసీఎం వెనుక నుండి బైక్ ను ఢీకొట్టి అతను పై నుండి డీసీఎం వెళ్లడంతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.




# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి.

# పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి

## ఎంపిటిసి సరిత నగేష్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 2020 సంవత్సరం ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని నామాపురం ఎంపిటిసి ఉరిపక్క సరిత నాగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులే గడువు ఉన్నందున ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

## – జర్నలిస్టులందరికీ ఆరోగ్య భీమా వర్తింపజేయాలి

## – టియుడబ్ల్యూజే నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలి అని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారంకు మూడవ రోజుకు చేరుకున్నాయి మూడవరోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు టియుడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్ ఆదివారం దీక్ష శిబిరానికి వచ్చి జర్నలిస్టులకి పూలదండలు వేసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కేటాయింపులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు స్థానిక శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదలైనటువంటి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాక ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ఈరిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చోటుప్పల్ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృషి మొత్తం ప్రకృతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు.

సూర్య



### ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు

# ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినుల కుటుంబాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చెరో లక్ష రుపాయాల చోప్పున ఆర్థిక సహాయంను అందించారు. వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. భాదిత కుటుంబాలనుఅన్ని విధాలుగా ఆదుకుంటామని, వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందజేస్తామని తెల్పారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దే గెలుపు

### నల్లమోతు భాస్కర్‌రావు





అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్‌షిప్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, ఉద్యమ నాయకులు అన్న బిమోజు నాగార్జున చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.డి. షోయబ్ పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ఇటీవలే స్వర్గస్తులైన మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు ను స్మరించుకొని 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోను, ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. అధికారాన్ని కోల్పోయినప్పటికీ పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు అధైర్య పడవద్దని తెలిపారు. అలాగే రేపు పట్టణంలోని టీఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించు మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొననున్నారు అని తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మఖ్దూం పాషా, యువనేత నల్లమోతు సిద్దార్థ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, సీనియర్ నాయకులు మధార్ బాబా, ఖాజామొయినుద్దీన్, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జిలు, వార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఈరోజి నాయక్‌కు ఘనంగా పదవి విరమణ సన్మానం

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దేవుని గుట్ట తండ గ్రామపంచాయతీ ఆవరణలో ఐదు సంవత్సరాల పాలన కాలాన్ని పూర్తి చేసుకున్న సర్పంచ్ గుగులోతు ఈరోజి నాయక్, మరియు పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం





నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచు ఈరోజు నాయక్, ఎంపీటీసీ గుగులోతు నరేష్, వార్డు సభ్యులను సాలువాలతో ఘనంగా సన్మానించి నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా గ్రామాభివృద్ధికి తోడుపడి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును పొందే విధంగా కృషి చేసినారని అన్నారు. సర్పంచి యొక్క కృషి, పట్టుదల సమర్థవంతమైన అతని యొక్క పాలనే ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు నిదర్శనమని తెలిపినారు. సర్పంచ్ ఈరోజినాయక్ మాట్లాడుతూ తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో నెరవేర్చిన అభివృద్ధి పనులను తెలియజేసినారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చి గ్రామ ప్రజల మన్ననలను అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధిలో తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంబోతు నరేష్, ఉప సర్పంచ్ కళావతి, బంజారా సంఘ నాయకులు జి కాల్ రామ్, గ్రామ పెద్దలు సుధాకర్, బద్రు, పాండు, కార్యదర్శి ఈరోజి, ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

# వెంకేపల్లి భగత్ యూత్ నూతన కమిటీ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో భగత్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చూడి విజయ్ రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులుగా మారోజు సదానంద చారి, మండలి సతీష్‌లు, ఉపాధ్యక్షులుగా కట్టపోలోజు సతీష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి మహేష్, సహాయక కార్యదర్శిగా తీపి రెడ్డి దిలీప్ రెడ్డి, కోశాధికారిగా బాత్క మనోజ్, సాంస్కృతిక విభాగం గా కట్టపోలోజు వెంకటాచారి, క్రీడా విభాగంగా పబ్బతి సుమన్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మా భగత్ యూత్ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికై, గ్రామంలో గల పేదవారికి తమ వంతు సహాయ సహకారాలు అందించ డానికి మా యూత్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఇమ్మారెడ్డి రాజ బహదూర్ రెడ్డి నాయనమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి చొక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు సోమేశ్వర్, తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, జాజి రెడ్డిగూడెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వెంకన్న, ప్రసన్న కుమార్, చంద్రశేఖర్, నాగు, మహేందర్, నవీన్, సురేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే కులవృత్తుల అభివృద్ధి సాధ్యం

### పి.వి శ్యామ్ సుందర్ రావు




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంలో అణగారిన వర్గాలు, కుల వృత్తుల అభివృద్ధి కేవలం మోడి ప్రభుత్వం బిజెపితోనే సాధ్యమని బీజేపీ భువనగిరి పార్లమెంటు ఎంపీ కంటెస్టేడ్ పి.వి శ్యామ్ సుందర్ రావు అన్నారు. ఆదివారం పోచంపల్లి పురపాలక కేంద్రం లోని రజక వాడకలో జరిగిన రజక వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని రజకులు వృత్తిని ఇండస్ట్రీగా తీర్చిదిద్ది తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని వారు ఆకాంక్షించారు. అంత్యోదయ ఆలోచనతో మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర లోన్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లాంటి పథకాలను ఉపయోగించుకోని రజక వృత్తిదారులు లాండ్రి, డ్రైక్లీనింగ్ షాపులు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. రజకుల కోరకు ప్రతి గ్రామంలో దోబిగాట్ లు నిర్మించాలని, విద్యుత్ వాడకం లో రజకులకు సబ్సిడీ ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోచంపల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న రజక సంఘ భవన నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం ,పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, యెన్నం శివకుమార్ ,చిక్క కృష్ణ ,చింతల రామకృష్ణ, కొంతం శంకర్, నోముల గణేష్ ,పిట్టల అశోక్ ,కొండెం ఉపేందర్ ,దోర్నాల సత్యం, మేకల చొక్కరెడ్డి ,బండిరాల సుశీల ,రచ్చ సత్యనారాయాణ ,తండ రమేష్ ,రచ్చ కరుణాకర్ ,వల్లదాస్ మహేందర్ ,శ్రావణ్ ,ముటపూరం రవి ,కుల సంఘం నాయకులు చేరాల నర్సిహ్మ ,ఇబ్రహీం పట్నం అంజయ్య ,చేరాల చిన్న నర్సిహ్మ, చెరాల లింగయ్య, రజక యువజన నాయకులు సైదుగాని స్వామి, ఇబ్రహీంపట్నం శేకర్, గొలనుకొండ ప్రభాకర్, ప్రభాకర్, చేరాల రాజు, రామచర్ల ప్రభాకర్, బీమ్ రాజు, నెలకంటి చిన్న మల్లేష్, గోరుకంటి మునిరాజ్, నేలకంటి పెద్ద మల్లేష్, బండిరాల కుమార్, చేరాల ప్రేమ్ కుమార్, గొరుకంటి రాజు, ఇబ్రహీం పట్నం వెంకటేష్, సంపత్, రజక మహిళలు యువకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి మల్లేష్ తండ్రి మేడి రాములు అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం రాములు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చిరగొని శ్రీశైలం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మంకాల లింగయ్య, కాటం సత్తయ్య, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్, శంకర్ రెడ్డి, మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

